క్లుప్తంగా

సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఆర్‌బీవీఆర్ ఆర్ పాఠశాలలో గురువారం సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, సెక్రెటరి గోవర్ధన్‌రెడ్డి, జగత్ రెడ్డి, ఉమమహేశ్వర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్, మిట్టాపల్లి, బీబీపూర్ గ్రామాల్లో రాంపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తహసీల్దార్ రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రూ.2,203లు, బీ గ్రేడ్‌కు రూ.2,183లు చెల్లిస్తారని తెలిపారు. సొసైటీ సీఈవో నాగరాజు, పాలకవర్గ సభ్యులు, వీడీసీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్, సర్పల్లి తండాలో సిరికొండ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఈవో శ్రీకాంత్ గురువారం ప్రారంభించారు. సీఈవో మహ్మద్ అలీ, రైతులు రాజారెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



సుభాష్‌నగర్: నగరంలోని 17వ డివిజన్‌కు చెందిన సూర్యలక్ష్మీ నివాసం ఇటీవల ప్రమాదవశాత్తు దగ్ధమైంది. దీంతో బాధిత కుటుంబానికి గురువారం ధన్‌పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ నిత్యావసర సరుకులు, బియ్యం అందజేశారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. డివిజన్ ఇన్‌చార్జి రంజిత్, గడ్డం రాజు, మాస్టర్ శంకర్, సుక్క మధు, నాయకులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టును భర్తీ చేయాలి



సుభాష్‌నగర్: టీఎన్‌జీవో రాష్ట్ర సంఘంలో ఏర్పడిన ఖాళీ పోస్టును సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్‌ను నియమించి భర్తీ చేయాలని జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈమేరకు గురువారం టీఎన్‌జీవో జిల్లా కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన అత్యవసరంగా జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి, ఏకవాక్య తీర్మానం చేసి, కేంద్ర సంఘానికి నివేదించారు. అనంతరం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నేతికుంట శేఖర్, చిట్టి నారాయణరెడ్డి, పోల శ్రీనివాస్, సతీష్‌కుమార్, ఆకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ మేనిఫెస్టోకు అనూహ్య స్పందన'



రుద్రూర్: బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకు అనూహ్య స్పందన వస్తోందని బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని చిక్కడపల్లి, సులేమాన్ నగర్, రాణంపల్లి, రుద్రూర్, అక్బర్‌నగర్ గ్రామాల్లో పార్టీ నాయకులు చేస్తున్న సర్వేను గురువారం ఆయన పరిశీలించి, మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు క్షేత్ర స్థాయిలో సంతృప్తికరంగా ఉందన్నారు. ఈనెల 30న బాన్సువాడలో తలపెట్టిన సభను విజయవంతం చేయాలని కోరారు. జెడ్పీటీసీ నరోజి గంగారాం, నాయకులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో తెలంగాణ ముందంజ

- రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి
- మరోసారి అవకాశమిస్తే మరింత అభివృద్ధి : రూరల్ ఎమ్మెల్యే గోవర్ధన్
- నిజామాబాద్ నగర శివారులో రెడ్డి సంఘం ఆత్మీయ సమ్మేళనం



బాజిరెడ్డి, సురేష్‌రెడ్డికి ధరావత్తు సొమ్ము అందజేస్తున్న బాడ్సి గ్రామస్తులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తొమ్మిదిన్నరేళ్ల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాలో ముందంజలో ఉందని, తలసరి ఆదాయంలో దేశంలోనే నెంబర్‌వన్ స్థానానికి చేరుకున్నామని రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. నగరశివారులోని బోర్గాం(పి) లోగల మోటాటిరెడ్డి కల్యాణ మండపంలో గురువారం రెడ్డి బంధువుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సురేష్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలందరికీ ఏం కావాలో సీఎం కేసీఆర్‌కు తెలుసని, ఆ దిశగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఐదేళ్ల క్రితం హామీనిచ్చి ఇటీవల పసుపుబోర్డు ప్రకటించారని, ఎప్పుడు వస్తుందో తెలియదని విమర్శించారు.

రాజకీయ జీవితం రెడ్డిలతోనే..: బాజిరెడ్డి గోవర్ధన్

తన 40 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తిగా రెడ్డిలతోనే ముడిపడి ఉందని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. రాష్ట్రాన్ని అప్పులు చేశారని కేసీఆర్‌ను విమర్శించే కాంగ్రెస్ నాయకులు.. వారి మేనిఫెస్టోను ఎలా అమలేస్తారని ప్రశ్నించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు అవసరమైన దరావత్తు సొమ్మును బాడ్సి గ్రామానికి చెందిన రైతులు గురువారం బాజిరెడ్డికి అందజేశారు. గోవర్ధన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పాటల సీడీని ఆవిష్కరించారు. నుడా చైర్మన్ సంజీవ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఐడీసీఎంఎస్ చైర్మన్ మోహన్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు బాజిరెడ్డి జగన్, సుమనరెడ్డి, తనూజరెడ్డి, నల్ల సారిక, సుమలత గోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యేను కలిసిన బ్రాహ్మణ సంక్షేమ సంఘ సభ్యులు

నిజామాబాద్ సిటీ: తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో గురువారం సంఘం సభ్యులు రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ బ్రాహ్మణులకు బ్రాహ్మణ పరిషత్ ద్వారా అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. సంఘం అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే బ్రాహ్మణులకు అన్నివిధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సంఘ ప్రతినిధులు రోట్టే సురేష్ శర్మ, పుల్కల్ రమేష్, ఉదయ్ బోధంకర్, సభ్యులు కళ్యాపూర్ మాజీ సర్పంచ్ గుండెరావు, కోస్లీ చంద్రశేఖర్, జనగామ చంద్రశేఖరశర్మ, గోవిందరావు దేశ్ ముఖ్, అప్పాల కిష్టయ్య, శంకర్రావు, లక్ష్మణ్, వైరాగర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



నాయకులకు బీఆర్ఎస్ కండువాలు కప్పుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రావుట్ల గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ బాజిరెడ్డి రమాకాంత్, మైలారం మాజీ ఎంపీటీసీ నర్సయ్య, సిరికొండ సొసైటీ మాజీ చైర్మన్ రాజారెడ్డి తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు.

దళితుల సంక్షేమానికి సీఎం కృషి

- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నగరంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: దళితుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని, మాదిగల ఆర్థిక వృద్ధి కోసం దళితబంధు ఇస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. నగరంలోని జనార్దన్ గార్డెన్స్‌లో గురువారం మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, మాట్లాడారు. నగరంలో మాదిగ భవనం కోసం రూ. 50 లక్షలు మంజూరు చేశామన్నారు. రైల్వే కమాన్ వద్ద నిర్మించిన పార్కుకి బాబు జగ్జీవన్ రామ్ పేరు పెట్టామన్నారు. నగర అభివృద్ధి కోసం తనను మరోసారి ఆశీర్వదించాలన్నారు. మేయర్ నీతూకిరణ్, కార్పొరేటర్లు కంపల్లి ఉమారాణి ముత్యాలు, బట్టు రాఘవేందర్, మాజీ కార్పొరేటర్ కనకం సుధ సదానంద్, మాదిగ సంఘం నాయకులు సిద్ధిరాములు, శేఖర్, సుధాకర్ ఉన్నారు.

ఎల్‌ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి



నడిపల్లి శివారులో ప్లాట్ల కొలతల నమోదును పరిశీలిస్తున్న డీపీవో జయసుధ

డిచ్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ కోసం చేపట్టిన ఎల్‌ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్)ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) జయసుధ సూచించారు. మండలంలోని ధర్మారం(బి), నడిపల్లి గ్రామాల పరిధిలో ఎల్‌ఆర్ఎస్ ప్రక్రియను గురువారం ఆమె క్షేత్రస్థాయిలో సందర్శించి, తనిఖీ చేశారు. ఇప్పటికే ఎల్‌ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యజమానులకు సంబంధించి ప్లాట్ కొలతల నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ.. జిల్లాలోనే నడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అత్యధికంగా 2300 మంది ఎల్‌ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యజమానులకు పంచాయతీ సిబ్బంది ఫోన్ ద్వారా సమాచారం అందించి రిజిస్టర్ డాక్యుమెంట్ ప్రకారం వారి ప్లాటు కొలతలు నమోదు చేయాలన్నారు. ఎల్‌ఆర్ఎస్ ద్వారా ప్లాటు క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేసుకుంటే ఇంటి నిర్మాణం కోసం అనుమతి లభిస్తుందని, అవసరమైతే బ్యాంకుల నుంచి రుణసౌకర్యం పొందవచ్చన్నారు. లేదంటే ప్లాటును ఇతరులకు విక్రయించుకోవచ్చన్నారు. డీఎల్‌పీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు నిట్టుకిషన్‌రావు, రాజలింగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట



నందిపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

నందిపేట్ (ఆర్మూర్): ముస్లిం మైనారిటీ సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో గురువారం నందిపేట, డొంకేశ్వర్ ముస్లిం మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలతో ప్రతి ఇంట్లో వెలుగులు నింపారన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మీసాల సుదర్శన్, నాయకులు సయ్యద్ హుస్సేన్, మాచర్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి..

మాక్లూర్: తనను మరోసారి గెలిపిస్తే మంత్రి పదవి వస్తుందని, దీంతో నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముల్లంగి(బి), బొంకన్‌పల్లి, గుత్ప, గుత్పతండాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి, మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి ఓట్లేస్తే నట్టేట ముంచటం ఖాయమని అన్నారు. ఎంపీపీ మాస్త ప్రభాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బదుగు సత్యం, సర్పంచ్ పావణి శ్యామ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు అశోక్, ,చిన్‌రెడ్డి, అంజునాయక్ ఉన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు



కలిగోట్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ గ్రామంలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో దసరా అనంతరం ఐదు రోజులలోపు పౌర్ణమికి ముందుగా సద్దుల బతుకమ్మను నిర్వహిస్తారు. ఈసందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేశారు. మహిళలు, యువతులు బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హాజరై మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణలో బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం హర్షణీయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ దంపతులు, ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, జెడ్పీటీసీ తనుజ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ విమలరాజు, సర్పంచ్ విజయ్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాయక్‌రాజు, ఎంపీటీసీ జయగిరిధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ వేడుకల్లో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



నృత్యం చేస్తున్న చిన్నారులు

కమనీయం.. శ్రీవారి కల్యాణం



డిచ్‌పల్లి: మండల కేంద్రం శివారులోని ఏడో బెటాలియన్ ఆవరణలోగల లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అర్చకులు గురువారం అలివేలు, మంగ సమేత లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణం కమనీయంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాష్ ఆయన సతీమణి విజయలక్ష్మీ ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలు జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా నిత్యహోమము, బలిహరణం, స్వామి వారి కల్యాణం, అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి అశ్వవాహనంపై ఊరేగింపు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్స్ ఆంజనేయరెడ్డి, భాస్కరావు, ఏవో హంసరాణి, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దుర్గామాత నిమజ్జనం



నిజామాబాద్ సిటీ: జిల్లాలో దేవిమాత విగ్రహాల నిమజ్జనం గురువారం ప్రశాంతంగా ముగిసింది. అంతకుముందు అమ్మవార్ల శోభాయాత్రను మండపాల నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం దుర్గామాతలను నిమజ్జనం కోసం నిర్మల్ జిల్లా బాసర గోదావరికి తరలించారు. బుధవారం రాత్రి మొదలైన నిమజ్జన ఘట్టం మరుసటిరోజు(గురువారం) ఉదయం వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా మాత దీక్షపరులు నిమజ్జనం అనంతరం గోదావరి వద్ద దీక్షలు విరమించారు.

నియామకం

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడిగా ఏరుకొండ శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ మండల అధ్యక్షుడు చెలివేరి దాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ అంజయ్య, సర్పంచ్ విజయ్, ఎంపీటీసీ అశ్విని శ్రీనివాస్, బీఆర్ఎస్ నేతలు శ్రీనివాస్ గౌడ్‌కి అభినందనలు తెలిపారు.

విఠలేశ్వరుడికి ద్వాదశి పూజలు

రుద్రూర్: మండల కేంద్రంలోని పాండురంగ విఠలేశ్వరస్వామి ఆలయంలో గురువారం ద్వాదశి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇందూర్ సునీతచంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చిదుర వీరేశం, పూజారి రామశర్మ, నారాయణరావ్ బాబా, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,400	వెండి (కిలో)	76,200
22 క్యారెట్స్	57,535	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	10	20	పచ్చిమిర్చి	70	90
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	75	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 లింగోచ్చా-(తెలుగు)-10.30
భగవంత్ కేసరి(తెలుగు)-1.30,4.30, 7.30,10.30

స్క్రీన్-2 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-10.20 4.30
లియో(తెలుగు)-1.25,7.30,10.35

స్క్రీన్-3 ఒక్కడే-1(తెలుగు)-10.30
టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 1.25 7.30,10.30
మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 తేజస్(హిందీ)-12.45
లియో(తెలుగు)-3.25 10.15
టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-6.50

స్క్రీన్-2 మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-1.35
తేజస్(హిందీ)-4.40,7.20,10.00

స్క్రీన్-3 లింగోచ్చా(తెలుగు)-12.40
భగవంత్ కేసరి(తెలుగు)-3.40
మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)-7.05
దిమహి(తెలుగు)-10.10

స్క్రీన్-4 ఒక్కడే-1(తెలుగు)-1.15
టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-3.55
ఓట్(తెలుగు)-7.20
భగవంత్ కేసరి(తెలుగు)-10.20

దేవి టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)
నటరాజ్ మార్టిన్ లూథర్ కింగ్(తెలుగు)
లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్ లియో(తెలుగు)

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



డిచ్‌పల్లిలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

డిచ్‌పల్లి/ఇందల్వాయి/మోపాల్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో గురువారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కోసం అందజేస్తున్న రైతుబంధును నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం సరికాదన్నారు. దీన్ని నిరసిస్తూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు. నాయకులు శక్కరికొండ కృష్ణ, దండుగుల సాయిలు, డాక్టర్ షాదుల్లా, ఒడ్డెం నర్సయ్య, అంజయ్య, సాయిలు, విఠల్‌రాథోడ్, విశ్వప్రకాశ్, నయీం, జాకీర్, సాయినాథ్, సాయిరాం, రాజేశ్వర్, రామరాజు, శ్రీనివాస్, వాస్, శ్రీనివాస్‌రావు, ఉమాపతిరావు, భూమయ్య, దండు నర్సయ్య, భరత్, ముత్యం, సాయిరెడ్డి, అజీమ్, రొడ్డరాజు, సత్యనారాయణ, ఎంపీపీ రమేష్ నాయక్, దాసు, వైస్ ఎంపీపీ అంజయ్య పాల్గొన్నారు.



ఇందల్వాయిలో..



మోపాల్‌లో..

ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం

బాల్కొండ: మండలంలోని నాగాపూర్ గ్రామంలో మున్నూర్‌కాపు సంఘ సభ్యులు గురువారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు అండగా ఉండి ఓటు వేస్తామని ప్రకటించారు. తీర్మానం పత్రాన్ని ఎంపీటీసీ నారాయణకు అందజేశారు. సర్పంచ్ పెంటు లింభన్న, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయాలి

బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లో నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సన్నాహక మహాసభకు మాదిగలు, మాదిగ ఉపకులాల సోదరులు, సోదరిమణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆకారపు రమేష్ పిలుపునిచ్చారు. పట్టణంలోని రైస్‌మిల్ అసోసియేషన్ భవనంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడానికి ఈ సన్నాహక మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు లక్ష్మిగారి భూమయ్య, అబ్బయ్య, బూరె శంకర్, బండారి పోషెట్టి, సాయిలు, వినోద్, నగేష్, మహేష్, సంజీవ్‌లు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

నవీపేట: ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు గురువారం తహసీల్దార్ ధన్వాల్‌కు వినతిపత్రం సమర్పించారు. నాయకులు దేవేందర్‌సింగ్, రామ్‌సింగ్, కిషన్, గంగాధర్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.